## ఈ నెల 4న జాబ్‌మేళా

గద్వాలటౌన్, నవంబర్ 2 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 4న ఎంఎస్ఎన్ ల్యాబోరేటరి ఫార్మకంపెనీ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఇంటర్ జిల్లా నోడల్ అధికారి హృదయరాజు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు మేళా ప్రారంభమవుతుందని తెలిపారు. ఇంటర్ ఎంపీసీ, బైపీసీ,ఫార్మటెక్, ఎంఎల్‌టీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని తెలిపారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

గద్వాల అర్బన్. నవంబర్ 2 : నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సబ్ డివిజన్ అవరణలో సదస్సును నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడిఈ రమేశ్‌బాబు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌డివిజన్ పరిధిలో ఉన్న గద్వాల టౌన్,గద్వాల రూరల్,ధరూర్, కేటీదొడ్డి సెక్షన్ల పరిధిలో ఉన్న విద్యుద్ వినియోగదారులు తమ సమస్యను వ్రాత పూర్వకంగా రాసి అధికారులకు తెలియచేయాలని సూచించారు.

## కుక్కలదాడిలో బాలుడికి తీవ్రగాయాలు..



కుక్క దాడిలో గాయపడిన బాలుడు.

గద్వాల రూరల్, నవంబర్ 2 : కుక్కల దాడిలో ఓ బాలుడు తీవ్ర గాయాలైన ఘటన గురువారం మండలంలో అనంతపురం గ్రామంలో చోటుచేసుకున్నది. గ్రామస్థుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం గ్రామానికి చెందిన పెద్ద పిలుపన్న కుమారుడు సందీప్ (10) గురువారం ఉదయం ఇంటి ముందు ఉన్న కుక్కతో సరదాగ ఆడుకుంటూ ఉండగా ఒక్కసారిగా బాలుడిపై కుక్క దాడి చేసింది. దాడిలో తీవ్రంగా గాయపడిన బాలుడిని ప్రభుత్వ దవాఖానకు తరలించగా మెరుగైన చికిత్సకు కర్నూల్‌కు తరలించినట్లు తెలిపారు.

## జీవాలకు పీపీఆర్ టీకాలు..



వ్యాక్సిన్ వేస్తున్న పశువైద్యాధికారి శంకరయ్య

గద్వాల రూరల్, నవంబర్ 2 : మండల పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో కొండపల్లి,దౌదర్‌పల్లి గ్రామాల్లో గురువారం జీవాలకు పీపీఆర్ వ్యాక్సిన్ వేశారు. ఆరుమంది పాడీ రైతుల 1280 గొర్రెలు, 90 మేకలు, మొత్తం 1370 జీవాలకు వ్యాక్సిన్ వేసినట్లు పశువైద్యాధికారి శంకరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో నవంబర్ 20 వరకు టీకాలు వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శశికుమార్, ఫణీంద్ర, మాధవిలత,కృష్ణయ్య,రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- **ఎమ్మెల్యే తనయుడు సాకేత్‌రెడ్డి**



ప్రజాఆశీర్వాద పోస్టర్లు అందజేస్తున్న బండ్ల సాకేత్‌రెడ్డి

కేటీదొడ్డి, నవంబర్ 2 : నవంబర్ 6న జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తనయుడు సాకేత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేటీదొడ్డి మండల ప్రజాప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొనే ఈ ప్రజా ఆశీర్వాద సభను మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరు కలిసి భారీఎత్తున రావాలని కోరారు. భారీ ఎత్తున మహిళలు కూడా హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మనోరమ, జెడ్పీటీసీ రాజశేఖర్, వైఎస్ ఎంపీపీ రామకృష్ణనాయుడు, సర్పంచులు గోపాల్‌యాదవ్, సత్యన్న, మహబూబ్, ఎంపీటీసీ గోవిందురెడ్డి, నాయకులు చక్రధర్‌రావు, నవీన్‌కుమార్‌రెడ్డి, గోపి, జానీ, రామన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వార్డు ప్రజలకు బీఆర్‌ఎస్ పథకాలు వివరిస్తున్న కేశవ్

### కార్యకర్తకు పరామర్శ

ధరూరు,నవంబర్ 2: బీఆర్‌ఎస్ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని ఎమ్మెల్యే బండ్ల తనయుడు సాకేత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని నీలహళ్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త రేలింగం అనారోగ్యంతో ఉన్న విషయాన్ని తెలుసుకున్న సాయి గురువారం రేలింగను పరామర్శించారు. కార్యక్రమంలో నవీన్‌కుమార్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు చరన్, రాజు, అమిరేశ్, జగన్, ఉన్నారు.

### కృష్ణన్నను గెలిపించుకుందాం

గద్వాలటౌన్, నవంబర్ 2 : నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు పోతున్న బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మరో సారి గెలిపించుకుని అభివృద్ధిలో భాగస్వాములవుదామని మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో బుధవారం ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటిని ఆయన సందర్శించి అభివృద్ధిపై వివరించారు. కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి ఫలాలు ప్రతిఇంటికి చేరుతున్నాయన్నారు. అలాగే కృష్ణమోహన్‌రెడ్డి సహకారంతో మున్సిపాలిటిని అభివృద్ధి పథంలో నడిపించుకుంటున్నామని చెప్పారు. ఈ ఎన్నికల్లో కృష్ణన్నకు మద్దతుగా నిలబడాలని వార్డు ప్రజలను కోరారు. అన్ని వర్గాల అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. ఆయన వెంట హనీఫ్, జహీర్, వంశీ, భాస్కర్, ఆరీఫ్ తదితరులు ఉన్నారు.

### నేడు ఎమ్మెల్యే పర్యటన

మల్దకల్, నవంబర్ 2 : ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మండలంలో పర్యటిస్తారని ఎంపీపీ రాజారెడ్డి తెలిపారు. మండలంలోని తాటికుంట గ్రామంలో ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు. అలాగే శేషంపల్లి, ఎద్దులగూడెం, చర్లగార్లపాడు, నీలిపల్లి, మద్దెలబండ, పెద్దతండా, చిన్నతండా, పెద్దొడ్డి, మల్దకల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తారన్నారు. కావున మండలంలోని ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తప్పకుండా పాల్గొనాలన్నారు.

## జూరాలకు స్వల్ప వరద

ధరూరు, నవంబర్ 2 : జూరాల ప్రాజెక్ట్‌కు స్వల్ప వరద ప్రవాహం యథావిధిగ కొనసాగుతున్నది. ప్రాజెక్ట్‌కు ఎగువ నుంచి 2500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ప్రవాహం వస్తున్నది. నెట్టెంపాడు లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు, ఎడమ కాలువ ద్వారా 730 క్యూసెక్కులు, కుడి కాలువ ద్వారా731 క్యూసెక్కుల నీటిని ఆయకట్టుకు విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 6.462టిఎంసీలకు ప్రస్తుతం ప్రాజెక్ట్ 2.755 టిఎంసీల నీటిమట్టం కల్గి వుంది.

# స్థాయికి మించిన వైద్యం చేయొద్దు

- *వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి మధుసూదన్‌రెడ్డి*
- *జిల్లాలో విస్తృతంగా తనిఖీలు*
- *పలు క్లినిక్‌లు తాత్కాలికంగా సీజ్*



ఆలూరులో క్లినిక్‌ను తనిఖీ చేస్తున్న అధికారి మధుసూదన్‌రెడ్డి

గద్వాల అర్బన్, నవంబర్ 2 : గ్రామీణ వైద్యులు రోగులకు స్థాయికి మించి వైద్యం చేయకూడదని జిల్లా వైద్య ఆ రోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని గట్టు, కేటీదొడ్డి, ధరూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో గురువారం సాయ ంత్రం విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించ ని పలు క్లినిక్‌లను తాత్కాలికంగా సీజ్ చేసినట్లు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స మా త్రమే చేయాలి తప్పా మలేరియా, డెం గీ, టైఫాయిడ్ వంటి రోగాలకు వైద్యం చేయొద్దని, డాక్టర్ అని పేరు పెట్టుకోరాదని, ప్రిస్క్రిప్షన్ చీటీలు కూడా రాయొద్దన్నారు. రోగులకు అధిక మోతాదు మందులు కూడా ఇవ్వరాదని సూచించారు. చిన్నారులు, గర్భిణులకు చికిత్స చేయకూడదని, అత్యవసర వైద్యం కో సం ప్రభుత్వ దవాఖానకు రెఫర్ చే యాలని సూచించారు. రోగులతో అ ధిక ఫీజు వసూలు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. క్లినిక్‌లలో బెడ్లు, బాటిల్ స్టాండ్లు, హైడోస్ మందులు ఉండకూదన్నారు. ఈ మధ్యకాలంలో గ్రామీణ వైద్యులు ఎలాంటి స్థాయి చికిత్సలు చేయాలో అరోగ్యశాఖాధికారులతో అవగాహన కల్పించామని, తూతూమంత్రంగా వ్యవహరించి నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తనిఖీల్లో తిరుమల్‌రెడ్డి, నర్సయ్య తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ‘ 1 ’ లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
**Cont. 7799955358, 7799955357**
NT-MBNR

**BUSINESS OFFER**

★ **ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి** అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

**WANTED**

★ **రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల** ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**PUBLIC NOTICE FOR CHANGE OF NAME**

I, **M A HAMID SIDDIQUI** (New Name) S/o **M A WAHEED SIDDIQUI,** previously called **MOHAMMED ABDUL HAMID SIDDIQUI** (Old Name) R/o H. No. 1-4-134-A-9/2, , kn Colony New Prem Nagar Street at Mahabubnagar Town and District Telangana State-509001, do here by Change My Name From **MOHAMMED ABDUL HAMID SIDDIQUI** (Old Name), to my subscribing name **M A HAMID SIDDIQUI** (New Name) with Immediate effect. And from today **MOHAMMED ABDUL HAMID SIDDIQUI** is known to be as**“M A HAMID SIDDIQUI”.**

**PLOT FOR SALE**

★ **కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్** ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
*For Advertisement Enquiry*
*Please Contact...*
9182777641
9182777654
9182777794